# వ్యా... మోహం

సూరేపల్లి విజయ




**సౌదీ** అరేబియా.

అగ్గిపెట్టెలాంటి తన ఫ్లాట్‌లో కూర్చుని వెక్కివెక్కి ఏడుస్తున్నాడు గోపాలం. తెలుగు కామెడీ సినిమా చూసినప్పుడు కూడా ఇంతగా ఏడవలేదు గోపాలం. హమ్మ.... హమ్మ ... ఆ ఏజెంట్‌గాడు తన చెవిలో ఏకంగా పెట్రోల్ బావే పెట్టాడు.

"నీ కీ మొహం చూస్తే సౌదీ అరేబియాలో కుబేరుడి కజిన్ అవుతావ్ ... ఓ పాతిక వేలు ఇప్పుడు కట్టు, మరో పాతికవేలు విమానం ఎక్కేముందు కట్టు!" అన్నప్పుడే తను 'నో!' అనాల్సింది. అయినా తన బుద్ధి ఏమైంది? సినిమాల్లో విదేశాల షోకు చూసి, పత్రికల్లో

ఆర్టికల్స్ చదివీ, శుభ్రంగా బ్యాంక్ ఉద్యోగం చేసుకోకుండా, నేను సౌదీకి వెళ్తా, నేను అమెరికాకు వెళ్తా అని ఎంత బేవార్స్‌గా ఆలోచించాడు? ఉన్న ఊరు వదిలి, కన్నవాళ్లని కాదని, తాను మనసారా ప్రేమించిన తన మరదలు ప్లస్ కాబోయే భార్య ధీరజ మాటల్ని పెడచెవిన పెట్టి ...

ఆ రోజు తాను సౌదీకి బయలుదేరిన ముదనష్టపు రోజున ....

***

"యాహూఁ...!" అంటూ అరిచి కనీసం రెండు అంగుళాలైనా పైకెగరాలన్న ఉత్సాహాన్ని ప్రదర్శించి, నడుం విరగ్గొట్టుకుని, ధీరజ తనకు చేయి అందించడంతో లేచి మంచంమీద కూర్చున్నాడు గోపాలం.

"ఏమిటి బావా, సంబడం...? హర్షద్ మెహతా స్వంతంగా తనే ఓ బ్యాంక్ పెట్టి, దానికి నిన్ను ఛైర్మన్‌ని చేస్తానన్నాడా?" బావ మొహంలోని వేయివాట్ల వెలుతురు చూసి అడిగింది మరదలు ధీరజ.

"నేను విదేశాలకెళ్తున్నానోచ్...! అయితే, అమెరికా, లేకపోతే సౌదీ అరేబియా!" ఉత్సాహంగా చెప్పాడు గోపాలం.

"అదేమిటి బావా.... మొన్నటివరకూ బాగానే ఉన్నావుగా? ఢిల్లీకి గానీ వెళ్లొచ్చావా? అక్కడ రాజకీయాలు చూసి పైత్యం చేసిందా?" కోపంగా అడిగింది ధీరజ.

"అదేమిటి ధీరూ ...! ఇది నా కల ... నా డ్రీమ్ ... నా స్వప్నం ...!"

"గాడిద గుడ్డేం కాదూ ...! శుభ్రంగా బ్యాంకు ఉద్యోగం చేసుకుని నాకో బుల్లి గోపాలాన్నిచ్చి ఉండక, దూరపు కొండల్ని చూసి వెళ్తావేమిటి? ఉండు ... ఓ వంద నిమ్మకాయలు తెచ్చి తలంటుతా!" అంది ధీరజ.


"ధీరూ ... ధీరూ!" తలపట్టుకుని సినిమా స్టయిల్‌లో ఓ ఎక్స్‌ప్రెషనిస్తూ, "నేను సౌదీకి వెళ్లి, బోలెడు డబ్బు నీకు పంపిస్తూ ... పంపిస్తూ ... వీలైతే అక్కడే సెటిలై, నిన్ను తీసుకెళ్తా! సౌదీలోనో, లేకపోతే అమెరికాలోనో సెటిలవుదాం!" డ్రీమ్స్‌లోకి వెళ్లిపోతున్నాడు గోపాలం.

"ఎలా అయిపోయావు, బావా ...! సరే, నీ ఉత్సాహాన్ని ఎందుకు కాదనాలి? రెండేళ్లలో తిరిగొచ్చి నన్ను పెళ్లి చేసుకుంటావుగా?"

మరదలి మొహంలోకి చూసి, "తప్పకుండా!" అన్నాడు.

"లేకపోతే?"

పెళ్లి కార్డు పంపించింది ధీరజ. గోపాలం కనపడ్డ ప్రతి అరబ్ షేక్‌మీద పడి ఏడవడం మొదలెట్టాడు. రెండురోజుల తర్వాత కరవడం మొదలెట్టాడు. అయిదో రోజు అక్కడ స్థిరపడ్డ ఓ తెలుగు డాక్టర్ గోపాలానికి ఎయిడ్స్ ఉందని తేల్చి చెప్పాడు. అతనితోపాటు చాలామందికి సోకిందని హెచ్.ఐ.వి. మీద ఒట్టేసి మరీ చెప్పాడు.



"లేకపోతే ... నీ ప్రాణాలు తీసుకుంటావా? వద్దు ... అంత పని చేయకు ధీరూ!" అన్నాడు మరదలికి తనమీదున్న ప్రేమకు ఎగ్జయిటవుతూ.

"మాగజైన్సూ, నవలలూ తెచ్చిస్తూంటాడు చూడు ... సుందరం అని ... ఇంచుమించు నీ అంత స్మార్ట్‌గా ఉంటాడు. నెలకు అయిదు వేలకు పైమాటే సంపాదన!"

"ఇప్పుడు అతని ప్రస్తావన ఎందుకు?" అర్థంగాక అడిగాడు.

"మరేం లేదు, అతని గురించి నీ అభిప్రాయమేమిటి?"

"ఎందుకు?"

"రెండేళ్లలో నువ్వు రాకపోతే, ఆల్టర్‌నేట్‌గా అతడ్ని చేసుకుందామని!"

ఉలిక్కిపడి, వెంటనే ధీరజ చేతులు పట్టుకుని, "ఆఁ... అంత పని చేయకు!" అన్నాడు కాస్త భయంగా.

ఆ తర్వాత నానా తంటాలూ పడి ఏజెంట్ చేతిలో ఏభై వేలు పోసి ఫ్లయిట్ ఎక్కి బోలెడు డ్రీమ్స్ ఫ్లయిట్‌లోనే కంటూ సౌదీ అరేబియాలో అడుగుపెట్టాడటు.

దేర్ ఎండ్స్ ద మేటర్ ... ఊహూఁ ... దేర్ స్టార్ట్స్ ద మేటర్!

***

ఓ రెంటల్ బ్రోకర్ గడ్డం పట్టుకుని ఓ అగ్గిపెట్టెలాంటి ఇల్లు తీసుకున్నాడు. అద్దె మన కరెన్సీలో ఆరువేలని తెలిసి గుండెలు బాదుకున్నాడు. వెంటనే బ్రోకర్ గోపాలం నోరు మూసి "ఇక్కడ గుండెలు బాదుకుంటే ఏదో బాంబు పేలుస్తున్నావని పాతిక కొరడా దెబ్బల శిక్ష వేస్తారు!" అని వార్నింగ్ ఇవ్వడంతో గుండెలు బాదుకునే ప్రోగ్రామ్ వాయిదా వేశాడు గోపాలం.

పాతికవేలు జీతమని మురిసిపోయాడు. అద్దెకే ఆరువేలు. ఆ బాధనుంచి రిలాక్స్ అవుతూ స్నానం చేసి సూట్‌కేసులో నుంచి సూటు తీసి వేసుకుని టై కట్టుకుని అద్దంలో చూసుకున్నాడు.

తనిప్పుడు జనరల్ మేనేజర్ ... బహుశా ఈపాటికి కారు కూడా వస్తూండాలి (ఇండియాలో బ్రోకర్ అలాగే చెప్పాడు మరి!) అనుకుంటూ చాలాసేపు వెయిట్ చేసి విసుగొచ్చి బయటకొచ్చాడు. తన జేబులో ఉన్న ఆ కంపెనీ అడ్రెస్ చూసుకుని చచ్చిచెడీ అక్కడికి చేరుకున్నాడు.

***

"క్యాబే ... క్యా హోనా?" గేటు దగ్గరే ఆపి అడిగాడా గూర్ఖాలాంటి వ్యక్తి.

గోపాలానికి చిర్రెత్తుకొచ్చింది. మరో పది నిమిషాలైతే తాను ఆ కంపెనీకి జనరల్ మేనేజర్ అని తెలిసి అతనే పశ్చాత్తాపపడతాడులే అనుకుని, "మై జనరల్ మేనేజర్ హై ... హూ...

"ఇవాళ తేదీ ఎంత?"
"తెలియదు."
"నీ చేతిలో పేపరు ఉందిగా చూడు."
"ఇది నిన్నటి పేపరు...దీనిమీద నిన్నటి డేట్ ఉంటుంది."
- కలవర్తి సత్యం, ఏలూరు



హుం...!" అన్నాడు వచ్చీ రాని భాషలో.

"ఛల్.... ఛల్ బే ... ఛల్!" అన్నాడతను మెడపట్టి బయటకు గెంటుతూ.

ఈలోగా అటు వెళ్తున్న ఓ వ్యక్తి వచ్చి గోపాలాన్ని ఎగాదిగా చూసి అడిగాడు వచ్చీ రాని తెలుగులో.

గోపాలం చెప్పింది విని, మరోకతని దగ్గరకి తీసుకెళ్లాడు.

"ఏమిటీ ... అయితే నువ్వు జనరల్ మేనేజర్‌వా?" ఆ వ్యక్తి తెలుగులో అడిగాడు.

"అవును!" గోపాలం ఉక్రోషంగా అన్నాడు.

"ఏమి లేదు, నేను ఛైర్మన్‌నిలే! ఇక్కడికి వచ్చేదాకా నేనూ అలాగే అనుకున్నాను. పద ... పద! ఇది పెద్ద కార్ల సర్వీసింగ్ కంపెనీ! నాకు కార్లు తుడిచే ఉద్యోగం ఇచ్చారు!" అంటూ ఆయిల్ మరకలతో, జిడ్డుగా ఉన్న దుస్తులు అందించాడతను.

"ఛీ...ఛీ! నేను జనరల్ మేనేజర్‌ని ... వెళ్లి ఛైర్మన్‌ని కలుస్తా" అంటూ ముందుకు కదిలాడు.

ఈలోగా ఓ లావుపాటి షేక్ వచ్చాడు.

"ఏమైంది?" తన భాషలో అడిగాడు. అక్కడి గొడవ చూసి. జరిగింది చెప్పాడు ఒకతను.

ఆ ఆయిల్ మరకల బట్టలు తీసి, 'వేసుకో ..!' అన్నట్టు గోపాలంవైపు విసిరాడా షేక్.

"నేను వేసుకోను!" బుంగమూతి పెడుతూ మరింత ఉక్రోషంగా అన్నాడు గోపాలం.

"అచ్చా! ఠీక్ హై! ఠీక్ హై!" అంటూ అతను వెళ్లిపోయాడు.

"చూశావా? నా సంగతి అతనికి తెలిసినట్టుంది!" అన్నాడు గోపాలం గర్వంగా ఇందాక తనతో మాట్లాడిన తెలుగతనితో.

"ఏమిటి తెలిసేదీ...? కాసేపాగు నీకే తెలుస్తుంది!" అంటూ గోపాలంవైపు జాలిగా చూసి వెళ్లిపోయాడు.

మరో పది నిమిషాల తర్వాత ఓ పఠాన్ వచ్చాడు. హిందీ సినిమాలో విలన్‌లా ఉన్నాడు. వస్తూనే సర్రున తన మొలలోనుంచి పొడుగాటి కత్తి లాగాడు. గోపాలంవైపు చూసి, సైగ చేసి అడిగాడు.

ఆ భాష గోపాలానికి అర్థం కాలేదు. వాడికి తెలుగూ, ఇంగ్లీషు రాదు. తనకి వాడి భాష అర్థం కాదు.



"పుణ్యం చేసినవాళ్లంతా స్వర్గానికి వెళతారు. మీలో స్వర్గానికి ఎవరు వెళతారు...చేతులెత్తండి?" అడిగింది టీచరు.

అందరూ చేతులెత్తారుగాని. గోపీ ఎత్తలేదు.

"ఏరా...నువ్వు స్వర్గానికి వెళ్లవా?"

"వెళదామనే ఉంది, టీచర్. కాని, స్కూలు వదలగానే ఇంటికి రాకపోతే ఒళ్లు చీరేస్తానన్నాడు మా నాన్న." జవాబిచ్చాడు గోపీ.

- కలపర్తి సత్యం, ఏలూరు

గోపాలం భయంగా చూశాడు. వెంటనే ఇందాకటి తెలుగు శాల్తీ వచ్చాడు. "నీ రెండు చేతుల్లో నీకు ఏ చెయ్యి అంటే ఇష్టం? అని అడుగుతున్నాడు!" గోపాలానికి అర్థమయ్యేలా చెప్పాడు.

"ఎందుకు?" భయంగా అడిగాడు గోపాలం.

"నీ కిష్టమైన చెయ్యి వదిలి, మరో చెయ్యి నరుకుతాడట! చాలా మంచోడు. ఛాన్స్ నీకే ఇచ్చాడు!"

జూబ్లీహిల్స్‌లో కారుబాంబు తన గుండెలోనే పేలినట్టు ఉలిక్కిపడ్డాడు.

"నేనేం చేశాను?"

"ఇందాక ఆ దుస్తులు వేసుకుని కార్లు తుడవమంటే తుడవనన్నావుగా! ఇతను ఈ కంపెనీ ఆస్థాన గూండా. ఎదురు తిరిగితే, కాలో, చెయ్యో తీసేస్తాడు. నెలకు యాభై వేల జీతం అతనికి!"

అమ్మో ...! ఇదెక్కడి దౌర్జన్యం ...? మనసులో అనుకున్నాడు. 'అచ్చా! ఠీక్ హై!' అని ఆ షేక్ వెళ్తే, దాని అర్థం ఇదా!

వెంటనే ఆ జిడ్డు బట్టలు వేసుకుని కారు తుడవటం మొదలెట్టాడు.

అలా మొదలయ్యాయి గోపాలం కష్టాలు డైలీ టీవీ సీరియల్ టైప్‌లో.

టీ నలభై, బ్రెడ్ యాభై. గడ్డం చేయించుకుంటే అరవై, పెంచుకుంటే ఫైన్ కింద వంద!

విచిత్రమైన వంటకాలు ... నాన్ వెజ్ అంటూ పెడతారు. అవి బల్లులో పిల్లులో అర్థం కాదు. అడుగుదామంటే వాడి భాషలో అరుస్తాడు. ఆఫీసుకు సెలవు పెడితే, తెల్లారేసరికి ఆ పఠాన్ అనబడే ఆస్థాన గూండా ఇంటికొచ్చి, నీకే కాలు కావాలి? అని అడుగుతాడు. మూడు నెలల్లో పది కేజీలు తగ్గాడు గోపాలం.

కడుపు చించుకుంటే సౌదీ అరేబియాలో పడుతుంది. పక్కవాడు పలకరించడు. ఎదురింటివాడు కనీసం ఓ నవ్వయినా నవ్వడు. పలకరింపుగా నవ్వితే, ఏ అమ్మాయికి లైనేస్తున్నావని తీసుకెళ్లి కొరడా దెబ్బలు శిక్ష వేసినా దిక్కు లేదు.

గోపాలానికి భారతదేశం గుర్తుకొచ్చింది. తమ దేశానికి పాకిస్తానీ వచ్చినా, అమెరికన్ వచ్చినా, చైనీ అయినా, సౌదీ అయినా ఎంత బాగా చూస్తారు? స్నేహం చేసి ఎంత కలుపుగోలుగా ఉంటారు? మరి వీళ్లేమిటీ ...?

థూ ...! నా బతుకు హైదరాబాద్ రోడ్లమీద గుంటల్లో పడి చావనీ! నదుల్లో, కాల్వల్లో ఆర్టీసీ బస్సులు పడిపోయినట్టుగా పడిపోనీ ... ఇలా రకరకాలుగా తనని తానే తిట్టుకున్నాడు గోపాలం.

ఆ బ్రోకర్‌గాడు ఎన్ని కలలు చూపించాడు. అదీ ఈస్ట్‌మన్ కలర్‌లో. రాఘవేంద్రరావు సినిమాల్లో పాటల్లా తానూ విదేశాల్లో అందంగా గడిపినట్టుగా ఊహించుకునేటట్లు చేశాడు. తీరా చూస్తే రామ్‌గోపాల్ వర్మ సినిమాల్లోని 'హింస'లా ఛ ... వర్మకు లెటర్ రాస్తే ఓ మంచి సినిమా తీస్తాడు ... అంత బాధల్లోనూ ఓ జీవంలేని నవ్వు నవ్వాడతను.

ఈలోగా కార్ల కంపెనీ ఓనర్ రెండో బేగం బట్టలుతకాలని హుకుం. ఛీ...ఛ...ఛీ... ఇలా అనుకుంటూ ఎలాగైనా ఇండియా వెళ్లాలి. నడుచుకుంటూ అయినా సరే ... అక్కడికి వెళ్లి హాయిగా గుమాస్తా ఉద్యోగం అయినా సరే

చేసుకోవాలి...!

ధీరుని పెళ్లి చేసుకుని, హాయిగా పిల్లా పాపలతో ఉండాలి. ఆరునెలల్లో పదహారు కేజీలు తగ్గాడు గోపాలం. పైగా ఈమధ్య ధీరజ వార్నింగుల మీద వార్నింగులిస్తోంది ఉత్తరాల ద్వారా.

ఆ ఊళ్లో ఓ మోస్తరు సంపాదిస్తున్న కుర్రాళ్ల లిస్టు పంపించి వాళ్లల్లో ఎవరిని చేసుకుంటే బాగుంటుందో సజెస్ట్ చేయమంది. తన పెళ్లికి రావడానికి కుదరకపోయినా, అక్షింతలు పోస్ట్‌లో పంపించమని రాసింది.

తప్పు ధీరజది కాదు, తనది. విదేశాల మీద మోజుతో ... తలను కారుకేసి కొట్టకోబోయి, కారు సొట్టపోతే ఆ గూండాగాడు తన చెమ్డా తీస్తాడని ఆ ప్రయత్నం విరమించుకున్నాడు గోపాలం.

ఓ రోజు కారు తుడుస్తూ తన పక్కనే వ్యాన్ తుడుస్తున్న శాల్తీని చూసి "నీ పేరేమిటోయ్?" అని అడిగాడు గోపాలం. అతను గోపాలాన్ని ఎగాదిగా చూసి, "దివాకరం!" అని చెప్పాడు.

"కాస్త ఈ కారూ తుడిచిపెడుదూ ..!" అన్నాడు గోపాలం అతను తెలుగువాడే అని తెలుసుకుని. ఉదయం నుంచీ ఒళ్లంతా నొప్పులు.

"పదేళ్లుగా ఈ కార్లు తుడుస్తూనే ఉన్నాను. ఇప్పుడు వ్యాన్ తుడిచే పనికి ప్రమోట్ అయ్యాను!" చెప్పాడు దివాకరం.

"పదేళ్లా?"

"అవును."

"ఏం చదువుకున్నావేమిటి? ఫోర్త్ స్టాండర్డా?" వెటకారంగా అడిగాడు గోపాలం.

"డబుల్ ఎమ్మే... గోల్డ్ మెడలిస్ట్‌ని!" అతను గోపాలంవైపు చూసి చెప్పాడు నిర్వేదంగా.

ఉలిక్కిపడ్డాడు గోపాలం. "ఇంత చదువూ చదివి ..."

"నీలాగే పదేళ్ల క్రితం ఆలోచించి ఏదో భ్రమపడి దూరపు కొండలు నునుపని వచ్చాను. ఏదో ఓ రోజు నా చివరి క్షణాల్లోనైనా ఇండియాకు వెళ్లకపోతానా అని ఆశ!" అన్నాడు దివాకరం. గోపాలం దివాకరంమీద పడి బావురుమన్నాడు. అతను, తన సీనియారిటీ గుర్తుకొచ్చి గోపాలాన్ని ఊరడించాడు.

***

తన పెళ్లి కార్డు పంపించింది ధీరజ. గోపాలం కనపడ్డ ప్రతి అరబ్ షేక్‌మీద పడి ఏడవడం మొదలెట్టాడు. రెండురోజుల తర్వాత కరవడం మొదలెట్టాడు. అయిదో రోజు అక్కడ స్థిరపడ్డ ఓ తెలుగు డాక్టర్ గోపాలానికి ఎయిడ్స్ ఉందని తేల్చి చెప్పాడు. అతనితోపాటు చాలామందికి సోకిందని హెచ్.ఐ.వి. మీద ఒట్టేసి మరీ చెప్పాడు.

అంతే...!

తమ దగ్గర పనిచేసే ఇండియానుంచి వచ్చిన వాళ్లని యుద్ధప్రాతిపదిక మీద తమ స్వంత ఖర్చులతో ఇండియాకి పంపించేశారు అరబ్ షేక్‌లు.

***

ఇండియాకు రాగానే హైదరాబాద్‌కు వచ్చి, అక్కడనుంచి తిరుపతికి వెళ్లి, ఆ సౌదీలో ఉన్న తెలుగు డాక్టర్ పేరుమీద అర్చనలు చేయించారు ఆ దేశంనుంచి వచ్చినవాళ్లు గోపాలంతో సహా.. అక్కడ వాళ్ల బాధ విని, ఎయిడ్స్ నాటకమాడి తమను తమ దేశానికి పంపించినందుకు కృతజ్ఞతగా. ఎయిడ్స్ నాటకం రక్తికట్టకపోతే తామూ ఆ దేశంలో కూలీలుగా జీవితమంతా గడపాల్సి వచ్చేది.

ఆ రోజే ధీరజ దగ్గరకి వెళ్లాడు. ఓ శాలువా కప్పుకుని దేవదాసులా. అక్కడికి వెళ్లాక తెలిసింది, తనను రప్పించడానికి ధీరజ పెళ్లి నాటకం ఆడింది అని. మరో వారం రోజుల్లో గోపాలం, ధీరజల పెళ్లి జరిగిపోయింది.

***

ఫస్ట్ నైట్ ...

"బావా .... నీకు ఎయిడ్స్ ఉందా? సౌదీ అరేబియాకు వెళ్లి దాన్ని తగిలించుకున్నావా?" గోముగా అడిగింది ధీరజ గోపాలం గుండెలమీద తల వాల్చి, కాసింత అనుమానంగా.

ఏడుపు మొహం పెట్టాడు గోపాలం. "ఛ!ఛ! నువ్వు కూడా నా శీలాన్ని శంకిస్తున్నావా ధీరూ! ఇంతకన్నా అక్కడనుంచి రావడానికి నాకు మార్గం కనిపించలేదు. దూరపుకొండలు నునుపని వెళ్లాను. ఆవకాయ కలుపుకుని అన్నం తిని ఎన్నాళ్లయిందో? తెలుగులో కామెడీ సినిమా చూసి ఏడ్చి ఎన్నాళ్లయిందో ... అన్నింటికీ దూరమయ్యాను. ఒక్కటి అర్థమైంది. ఎయిడ్స్ కన్నా విదేశాలకు వెళ్లాలన్న వ్యామోహం పెద్ద జబ్బని ... ఎయిడ్స్ మనిషిని చంపేస్తే, ఆ వ్యామోహం, మన అనుభూతులనూ, ఆనందాలనూ, విలువైన సంస్కృత సాంప్రదాయాలనూ దూరం చేసి మరీ చంపుతోంది!" బుద్ధిగా అన్నాడు ధీరజ నడుం వంపులో ముద్దుపెట్టుకుంటూ.

"బావా ... నా దగ్గర బోలెడు బంగారం ఉంది. అదంతా నీదే! పోనీ ఈసారి అమెరికా వెళ్తావా? అక్కడే హాయిగా సెటిలవ్వొచ్చు ఇద్దరం!" అంది అతని జుట్టులోకి వేళ్లు పోనిస్తూ.

"చంపుతా, ఆ మాట అన్నావంటే! అమెరికా వద్దూ, పాడూ వద్దూ! హాయిగా ఇక్కడే ఉండి ఓ బుల్లి గోపాలాన్ని నీకిస్తాను!" అన్నాడు గోపాలం.

"ఊహుం... ఓ బుల్లి గోపాలమూ ... ఓ బుల్లి ధీరజా!" అంది.

ఇక మాటలు చాలు అన్నట్టుగా అతని పెదవులను తన పెదవులతో మూస్తూ ....

**హమ్మయ్య... ఓ గోపాలం కథ ఎట్టకేలకు సుఖాంతం!**

■



"ఇన్ని పుస్తకాలు సంపాదించావ్‌కదా...మరి వాటికోసం షెల్ఫును ఎందుకు అరేంజ్ చేయలేదు?"

"పుస్తకాలంటే చొక్కాకింద పెట్టుకుని వచ్చేస్తాంకాని, షెల్ఫుని ఎలా తీసుకొస్తాం?"

\- కలవర్తి సత్యం, ఏలూరు